తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
28 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

○వేసవిలో దాహార్తి సమస్య తలెత్తకూడదు
○అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష

**నిజామాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**
నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ హాల్ లో శుక్రవారం వారు సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై, నగర ప్రగతిపై సమీక్ష జరిపారు. ఆయా శాఖల వారీగా మంజూరైన పనుల గురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయి, ఏ మేరకు నిధులు ఖర్చు చేశారు, ఎక్కడెక్కడ సదుపాయాల పునరుద్ధరణ జరిగింది తదితర వివరాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలు డివిజన్లలో సీ.సీ, బీ.టీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు, రోడ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉండగా, వాటిని వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. ముఖ్యంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ కూడా దాహార్తి సమస్య నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అమృత్ పథకం కింద కొత్తగా 18 మంచి నీటి ట్యాంకులకు గాను 14 ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, మిగితా నాలుగు ట్యాంకుల పనులను కూడా త్వరగా జరిపించాలని అన్నారు. అదేవిధంగా మంచినీటి పైప్ లైన్ విస్తరణ, భూగర్భ డ్రైనేజీ పనులను కూడా వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, మహా ప్రస్థానం ఆకృతిలో స్మశాన వాటికను నిర్మించాలని, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయాలను పూర్తి చేయించి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు పాటు పడుతూ, విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పీ.ఎం.శ్రీ నిధులతో అర్బన్ ఏరియాలోని ఆరు పాఠశాలల్లో చేపట్టిన పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించాలని అన్నారు. పన్నులను నూటికి నూరు శాతం వసూలు చేస్తూ, ఇరిగేషన్ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్బన్ లో ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు వేగంగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. కాగా, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు పథకాలు

## మత్స్య కార్మికులకు పరికరాల పంపిణీ:కలెక్టర్ గరిమ అగ్రవాల్

## నర్సింగాపూర్ లో మంచినీటి, చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ప్రారంభం



**బోయినపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**
మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో రూ. 8 లక్షల 91 వేలతో మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, శుక్రవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శ్రీనివాస్, ఎన్ ఎఫ్ డీబీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ కన్నప్ప, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎస్వీ మురుగన్, జిల్లా మత్స్య అధికారి సౌజన్యతో కలిసి ప్రారంభించారు. నర్సింగాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి అందించారు. అనంతరం చేప పిల్లల పెంపకం చేసే యూనిట్ ను ప్రారంభించారు. చేప పిల్లల ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు చేప పిల్లలకు వేసే దాణా, మందులు, చేపల వేటలో వినియోగించే వలలు, పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధి పొందేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని వివరించారు. ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ చొప్పరి రాంచంద్రం, అధికారులు ప్రకాష్ ముత్తు, సునీల్ కుమార్, విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన పీఎంశ్రీ నోడల్ అధికారి

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 27 (జనం సాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను పీఎంశ్రీ నోడల్ అధికారి ప్రవీర్ కుమార్ శుక్రవారం కలిసారు. పీఎం శ్రీ కింద జిల్లాలోని పలు విద్యాలయాల్లో అమలు అవుతున్న కార్యక్రమాలను పీఎంశ్రీ నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్, అర్బన్ ఎఫైర్స్ జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్ పరిశీలించేందుకు వచ్చి.. కలెక్టర్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మర్యాద పూర్వకంగా కలువగా, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పీఎంశ్రీ కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు, వివిధ నిర్మాణ పనులపై చర్చించారు.



## కునారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బీ) అప్రోచ్ రోడ్డు పనులు

# వేగవంతం చేయాలి

## పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ పనులు పర్యవేక్షించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :**
కూనరం రైల్వే ఓవర్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత శాఖకు బదలాయించామని, మిగతా 7లో



# ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు

**సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను సన్మానించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :**
సీఎం కప్ 2026 రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించిన క్రీడాకారులకు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సీఎంకప్ రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా నుంచి వెళ్లిన 22 మంది విద్యార్థులు 4 బంగారు పతకాలు,8 వెండి పతకాలు, 10 కంచు పతకాలు గెలుచుకున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ జన క్రీడా శాఖ అధికారి సురేష్, పేట ప్రెసిడెంట్ సురేందర్, పేట రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభరాణి, ఆర్చరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్, వివిధ క్రీడల కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంఎస్ రాజ్ ఠాకూర్ పాలకుర్తి మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో.. సర్పంచ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాలకుర్తి మండల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యంగా గ్రామీణ మౌలిక వసతులు, రోడ్లు, తాగునీరు, విద్యుత్, కాలువల నిర్మాణం తదితర అంశాలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంద్రమ్మ ఇండ్ల పథకం అమలుపై ప్రత్యేకంగా చర్చించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు, నిర్మాణ పనుల వేగవంతం, నాణ్యత ప్రమాణాల పరిరక్షణ వంటి అంశాలపై అధికారులను అప్రమత్తం చేశారు. ఎలాంటి ఆలస్యం లేకుండా లబ్ధిదారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు.అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేయాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పరిష్కరించేందుకు సమన్వయంతో పని చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, పాలకుర్తి మండల సర్పంచ్‌లు,రామగుండం మేయర్, డిప్యూటీ మేయర్ మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి

### మంథనిలో అరైవ్-అలైవ్ కార్యక్రమంలో మంథని సీఐ రాజు



**మంథని, (జనంసాక్షి) :** రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని మంథనిలో అరైవ్-అలైవ్ కార్యక్రమంలో మంథని సీఐ రాజు సూచించారు. శుక్రవారం మంథని పట్టణంలో సీఐ ఆధ్వర్యంలో అరైవ్-అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం 2026 లో భాగంగా, మంథని సర్కిల్ పరిధిలోని మంథని, రామగిరి, ముత్తారం పోలీస్ స్టేషన్ ల పరిధిలోని డ్రైవర్లకు కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 120 మంది డ్రైవర్లు హాజరయ్యారు. అవసరమైన డ్రైవర్లకు సీఐ రాజు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, ముత్తారం ఎస్ఐ రవి కుమార్, మంథని ఎస్ఐ -2 సాగర్ లతో కలిసి విజయవంతంగా నిర్వహించారు.

## ట్రాఫిక్ పోలీస్అరైవ్-అలైవ్ 2026




**గోదావరిఖని, జనంసాక్షి :** రహదారి భద్రత.. నియమాలు పాటించుట 2వ దశ, రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 22 నుండి 28 వరకు నిర్వహించనున్నారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో రహదారి భద్రతను పెంపొందించడానికి శుక్రవారం కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఆదేశాల మేరకు సి.హెచ్. శ్రీనివాస్ ట్రాఫిక్ ఏసీపి, ఆధ్వర్యంలో రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి పరీక్ష, షుగర్, బీపీ పరీక్షలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు, ఆటోడ్రైవర్లు, స్కూల్ బస్సు డ్రైవర్లు కు వారి కంటి పరీక్ష చేయించడం జరిగింది ×లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో× ఈ పరీక్షలు చేయించడం జరిగింది. సుమారు 200 మంది డ్రైవర్లు పరీక్ష చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీపి శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రైవర్లు గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవాలని వారు సురక్షితమైన మార్గంలో పోవాలని వారికి సంబంధించిన డాక్యుమెంట్లు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు ఉంచుకోవాలని. మద్యం తాగి వాహనం నడపరాదని ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బి. రాజేశ్వరరావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామగుండం, జి. హరి శేఖర్, ఎన్. రామరాజు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పోలీస్ డ్రైవర్లకు కంటి వైద్య శిబిరం

### రోడ్డు భద్రతలో డ్రైవర్ల కంటి చూపు కీలక పాత్ర

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ సహకారంతో 'అరైవ్?అలైవ్' రెండో విడత కార్యక్రమంలో భాగంగా పోలీస్ డ్రైవర్ల కోసం ప్రత్యేక కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహనదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న పోలీస్ శాఖ తమ సిబ్బంది ఆరోగ్యంపై కూడా సమాన శ్రద్ధ చూపుతోంది. రోజువారీ విధుల్లో వాహనాలు నడిపే పోలీస్ డ్రైవర్లకు స్పష్టమైన కంటి చూపు అత్యంత అవసరమైనందున ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సిబ్బంది ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా కంటి చూపును పరీక్షించుకోవాలని సూచించారు.గతంలో వాడుతున్న కళ్ల అద్దాలు ఉంటే వాటిని పరిశీలించి అవసరమైతే మార్చుకోవాలని తెలిపారు.కంటి చూపుతో పాటు ఇతర కంటి సమస్యలు కూడా ఉండే అవకాశం ఉన్నందున వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు."రోడ్డు భద్రతలో డ్రైవర్ల కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుంది. కంటి చూపు సరిగా ఉన్నవారే సమర్థవంతమైన సేవలు అందించగలరు" అని పేర్కొన్నారు.వైద్య శిబిరానికి సహకరించిన లయన్స్ క్లబ్ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.శిబిరంలో కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ డ్రైవర్లకు నిపుణులైన వైద్యులచే సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించబడ్డాయి. చూపు సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కళ్ల అద్దాలు అందజేశారు. అధిక స్థాయి కంటి సమస్యలు గుర్తించిన సిబ్బందిని మెరుగైన చికిత్స కోసం ప్రత్యేక కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ స్వయంగా సిబ్బందికి కళ్ల అద్దాలు అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బందిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు రహదారి భద్రతను మరింత బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, డాక్టర్ దుర్గ ప్రసాద్,ఆర్ఐలు శేఖర్,పెద్దన్న,మల్లేశం, వింగ్స్ ఇన్స్పెక్టర్లు బాబురావు,రమేష్ బాబు,శ్రీనివాస్, భీమేష్,సీసీ హరీష్, రాజేందర్,లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ మల్లికార్జున్, జోన్ చైర్మన్,సీనియర్ సభ్యులు రాజేందర్, రవీందర్ చారి,పోలీస్ సిబ్బంది మరియు సీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



### సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**గోదావరిఖని, జనంసాక్షి :**మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం తరపున అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. మేయర్ మహంకాళి స్వామి అధ్యక్షతన రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో రంజాన్ పర్వదినం రోజు చేయవలసిన ఏర్పాట్లపై వివిధ విభాగాల అధికారులు , మజీద్ కమిటీ ల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మజీద్ , ఈద్గా ల వద్ద రంజాన్ సందర్భంగా సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ తదితర సంస్థల సహకారంతో రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి రామగుండం , ఎన్ టి పి సి , గోదావరి ఖని , ఎయిట్ ఇంక్లైన్ కాలనీ ఏరియాలలో ఉన్న అన్ని ఈద్గా లు ,మజీద్ ల వద్ద అభివృద్ధి పనులతో పాటు ఫంక్షన్ హాల్స్ నిర్మాణం , కబ్రస్తాన్ లలో వసతులు ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రతి మజీద్ , ఈద్గా వద్ద రంజాన్ పురస్కరించుకొని టెంట్లు , కార్పెట్లు , మంచి నీళ్ళు , జెనరేటర్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఇంకా అవసరమైన వసతుల గురించి దృష్టికి తీసుకువస్తే వెంటనే చేపట్టడం జరుగుతుందని అన్నారు. రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గత ఏడాది రూ 12.50 లక్షల వ్యయంతో రంజాన్ ఏర్పాట్లు చేయగా ఈ దఫా రూ 14.20 లక్షలతో రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని అన్నారు. అలాగే సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థల సహకారం కూడా తీసుకొని వారి ప్రభావిత ప్రాంతాలలోని మజీద్ లు , ఈద్గా ల వద్ద ఇంకా అవసరమైన అన్నిఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో మత పెద్దలు దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నీటినీ పరిష్కరించే ప్రయత్నం చేస్తామని అన్నారు. అలాగే మైనరిటీ యువత కు ఉపాధి అవకాశాలు పెంపొందించాలని రామగుండం శాసన సభ్యులు ఎం .ఎస్. రాజ్ ఠాకూర్ అసెంబ్లీ లో చేసిన సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ కింద ఇ స్కూటర్ అనే పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. ఇ స్కూటర్ విలువ రూ 1, 50,000/- కాగా డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న నిరుద్యోగ మైనారిటీ యువకులు లబ్దిదారు వాటా రూ . 30, 000/- చెల్లిస్తే మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ 1,20,000 /- భరిస్తుందని అన్నారు. ఆన్ లైన్ "టి జి ఓ బి ఎం ఎం ఎస్ " వెబ్ సైట్ లో మార్చి ఒకటవ తేదీ లోపు ధరఖాస్తు చేసుకొని పత్రాలు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మెప్మా విభాగంలో సమర్పించాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని "ఇ స్కూటర్" ను ఓలా , రాపిడో , ఊబర్ వంటి సంస్థలతో అనుసంధానం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, సింగరేణి ఆర్ జి -1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ , అధికారులు చంద్ర శేఖర్, వీరా రెడ్డి , వర ప్రసాద్ , ఎన్ టి పీ సి అధికారి సూర్య నారాయణ , జెన్ కో ఎస్ ఇ శంకరయ్య , ఎ డి ఇ ఆయాజ్ బాషా , ఆర్ ఎఫ్ సి ఎల్ సీనియర్ మేనేజర్ వెంకట రెడ్డి , వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి , కార్పొరేటర్ లు ముస్తాఫా , షేక్ బాబు మియా , పాటు ఇస్లాం మత పెద్దలు ఆసిఫ్ పాషా , సర్దార్ , అబ్దుల్ రవూఫ్ , తయ్యబ్ అస్లాం , ఆరీఫ్ బాబా , మీర్ జాకీర్ అలీ , రియాజుద్దీన్ , నజీర్ , ఫజలుద్దీన్ , గౌస్ , గఫూర్ , ఫజల్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## పారువెల్ల దుబ్బపల్లె వెళ్లే మార్గమధ్యలో హై లెవెల్ బ్రిడ్జి కోసం అధికారులు పరిశీలన



**గన్నేరువరం, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామంలో శుక్రవారం పారువెల్ల పరిధిలోని దుబ్బపల్లె వెళ్లే మార్గమధ్యలో లోలెవెల్ బ్రిడ్జి ఉంది.వర్షాకాలం వస్తే రెండు మూడు నెలలు ప్రజలకు రాకపోకలు కు ఇబ్బంది కలుగుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి. పిఎం జివైఎస్. పథకంలో కిలోమీటర్ నర రోడ్డు మంజూరు చేయుటలో భాగంగా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రత్యేక అధికారులు. ఎన్ఐటి ప్రొఫెసర్ మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగినది. స్థానిక రైతులను అడిగి వరద ఎంతవరకు వస్తుంది అదేవిధంగా ఈ బ్రిడ్జ్ యొక్క అవసరం ఎంత ఉంది. క్షుణ్ణంగా అడిగి విషయాలు తెలుసుకున్నారు.తప్పకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా దీర్ఘకాలికంగా ఉండేటువంటి నాణ్యమైన బ్రిడ్జిని. నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజేష్ కుమార్,ఎస్ టి ఏ మెంబర్. పిఎం జి ఎస్ వై ప్రొఫెసర్. ఎస్. శంకర్, ఎన్ఐటి వరంగల్. ఎస్ టి ఏ కోఆర్డినేటర్ పిఎం జి ఎస్ వై.పిఆర్ డిఈ తిమ్మాపూర్ సబ్ డివిజన్ మంజుల భార్గవి, పిఆర్డిఇ రవి ప్రసాద్, మానకొండూర్ డివిజన్. పిఆర్ స్పెషల్ ఏఈ ప్రవీణ్ కుమార్, స్థానిక సర్పంచ్ లక్ష్మీరామిరెడ్డి, ఉప సర్పంచ్ సిహెచ్ తిరుపతి,మాజీ సింగిల్ విండో చైర్మన్ అల్వాల కోటి,మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి,వార్డు సభ్యులు సిహెచ్ మంగ మధుసూదన్ రెడ్డి,బండి పెల్లి సంతోష్, లచ్చిరెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి,సంజీవరెడ్డి,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1న కరీంనగర్‌లో ఉద్యమ కారుల కృతజ్ఞతా సదస్సు

### మంథని లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి




**మంథని, (జనంసాక్షి) :** మార్చి 1న కరీంనగర్ లో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమ కారుల కృతజ్ఞతా సదస్సు విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో మంథని నియోజక వర్గం ఇంచార్జీ గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మాట్లాడుతూ ఉద్యమకారులకు బాసటగా నిలుస్తామని ప్రజా ప్రభుత్వం హామీ ఇవ్వడం హర్షనీయమని, ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారునికి ప్రభుత్వం వెంటనే సంక్షేమ పథకాలు అందించాలని, ఉద్యమకారులను గుర్తించి వారికి పెన్షన్ తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రజా ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై కరీంనగర్ లో కృతజ్ఞతా సదస్సును ఏర్పాటు చేస్తున్నామని, ఈ సదస్సు కరీంనగర్ లోని అమరవీరుల స్తూపం నుండి ప్రెస్ భవన్ వరకు కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క ఉద్యమకారుడు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, మంథని విజయ్ కుమార్, గుర్రం దేవేందర్,రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, మంథని మండల అధ్యక్షుడు కాసిపేట సాంబయ్య, ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, ఉపాధ్యక్షుడు కొండల సమ్మయ్య సీనియర్ ఉద్యమ నాయకుడు రొడ్డ లింగయ్య జమ్మిడి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ విషయంలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

### అసలైన లబ్ధిదారునికి చెందని ఇళ్ల పట్టాలు



**గంభీరావుపేట ఫిబ్రవరి 28 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో విజిలెన్స్ అధికారులు దినేష్ రెడ్డి ప్రశాంత్ రావు శుక్రవారం రోజు గత ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు లో భాగంగా ఇండ్ల పంపిణీ లో మిగిలి ఉన్న 38 డబుల్ బెడ్రూం ఇళ్లలో అక్రమంగా ఉంటున్నారని ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు శుక్రవారం రోజు తనిఖీ చేపట్టారు తనిఖీల్లో భాగంగా వారి దగ్గర నుండి ఆధార్ కార్డు మీకు ఇల్లు మంజూరు సంబంధించిన పలు వివరాలు లబ్ధిదారులు నుండి సేకరించారు ఇట్టి విషయంపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని అధికారులు తెలిపారుఅసలైన లబ్ధిదారునికి చెందని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పట్టాలు.మాకు ఏమీ లేదు మేము అన్ని విధాల ఉండేవారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పట్టాలు మంజూరు చేశారని వారు ఇంతవరకు ఈ డబుల్ బెడ్ రూమ్ లో నివసించడం లేదని..? కిరాయిలకు ఇస్తున్నారని ...లబ్ధిదారులు ఆరోపణ చేస్తున్నారు, ఏమీ లేక మేము ఈ డబ్బులు బెడ్ రూమ్ లో ఉంటున్నామని ఇప్పుడు తనిఖీలని అంటూ మమ్మల్ని పిలిపించారని అసలైన లబ్ధిదారు ఎవరో నిజాలు తేల్చాలని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నిజమైన లబ్ధిదారునికి ఇల్లు మంజూరు చేయాలని కోరుచున్నారు

## ఆదమరిస్తే అంతే సంగతులు

### ప్రమాద సూచికలు ఎక్కడ

**గంభీరావుపేట ఫిబ్రవరి 27 (జనంసాక్షి)**ఆదమరిస్తే అంతే సంగతులు ప్రాణాలు పోవడమే తరువాయి. ఆర్ అండ్ బి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.ఏళ్ల తరబడి వాటిపై పట్టింపులేదు. గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ప్రధాన రహదారైన సిద్దిపేట,కామారెడ్డి వెళ్లే మార్గంలో మానేరు వాగుపై ఉన్న రోడ్డుగత కొన్నేళ్లుగా గుంతపడివుంది.అయిన అధికారులు మాత్రం దానిపై ప్రత్యేక దృష్టి పెట్టడం లేదు.ఏదైనా జరుగరాని ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని వాహనదారులు, ప్రజలు మండి పడుతున్నారు. ఈ మధ్యలో పోలీసులు,రోడ్డు రవాణ సంస్థ చేపట్టినటువంటి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని రోడ్డు భద్రత మహోత్సవాలు నిర్వహించినప్పటికీ వీటి పైన ఇలాంటి గుంతలపై చర్యలు చేపట్టని అధికారులు నిర్లక్ష్యమే అని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గుంతపడిన రోడ్డును బాగు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు, ఈ విషయం పై ఆర్ అండ్ బి అధికారులను వివరణ కోరగా పోలీస్ సిబ్బందికి చెప్పి ఒక బారికేడ్ ఏర్పాటు చేపిస్తామన్నారు.




## కమాన్ పూర్, గుండారం లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం

### రూ. 50 లక్షల నిధుల మంజూరు పట్ల మైనారిటీ సోదరుల కృతజ్ఞతలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని జామ మజీద్, గుండారం లోనిమహమ్మదీయ మస్జిద్ వద్ద శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు మైనారిటీ సోదరులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. జామా మస్జిద్‌కు రూ.10 లక్షలు, ఖబరస్తాన్ అభివృద్ధికి రూ.20 లక్షలు, గుండారం మహమ్మదీయ మస్జిద్‌కు రూ.10 లక్షలు, రొంపికుంట నూరాణి మస్జిద్‌కు రూ.10 లక్షలు మొత్తంగా రూ. 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల ముస్లిం మైనారిటీ సోదరులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు చెప్పారు తెలిపారు. నిధులు మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్‌కు సైతం మైనార్టీ సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ వేర్వేరు కార్యక్రమాల్లో ఏఎంసీ డైరెక్టర్ అబ్దుల్ రఫీక్, గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, కమిటీ వైస్ ప్రెసిడెంట్ రఫిక్ అహ్మద్ ఖాన్, మాజీ కో–ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ ముస్తాక్, అబ్దుల్ ఖాలీక్, సయ్యద్ ఇక్బాల్, మహమ్మద్ యూసుఫ్ లల్లు, మహమ్మద్ షౌకత్, ముజాహిద్, మహమ్మద్ తాజ్, కలీం, మథిన్, ఇజాజ్ ఖాన్, బాబా ముస్లిం మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎంపిఎఫ్ కమిషనర్‌కు పదవి విరమణ

### శుభాకాంక్షలు ఏఐటియుసి నాయకులు



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సి.ఎం.పి.ఎఫ్) కమిషనర్ హరిపచౌరి ఈ నెల 28 న పదవి విరమణ చేస్తున్న సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆద్వర్యంలో శుక్రవారం గోదావరిఖని సి.ఎం.పి.ఎఫ్ ఆఫీస్ ఆవరణలో జరిగిన రిటైర్మెంట్ పంక్షన్ కార్యక్రమంలో కమిషనర్ దంపతులకు నాయకులు పూల బోకే అందించి శాలువా కప్పి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కమిషనర్ హరిపచౌరి సింగరేణి కార్మికులకు చేసిన సేవలను కొనియాడుతూ వారి శేష జీవితం ఆనందంగా ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శులు కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, అర్జీ టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, నాయకులు అన్నారావు, గంగాధర్, ఎం.ఎ.గౌస్, ఎజ్జ రాజయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించిన సర్పంచ్



**ముత్తారం ఫిబ్రవరి 27(జనం సాక్షి)** ఇటీవల గెలుపొందిన సర్పంచ్ గ్రామంలో నెలకొన్న సమస్యలు సవాలుగా మారాయి.గత కొన్ని నెలలుగా మురికి కాలువల్లో చెత్త పేరుకుపోవడం దోమలు వృద్ధి చెంది గ్రామ ప్రజలు ఇబ్బంది పడడం ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం గెలుపొందిన సర్పంచ్ చొరవ తీసుకొని పేరుకుపోయిన చెత్తను మట్టిని తొలగింప చేస్తున్నారు.శుక్రవారం ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో సర్పంచ్ చిలువేరి జ్యోతి కార్మికులను ఏర్పాటు చేసి గ్రామంలోని మురికి కాలువలు శుభ్రం చేయించి గ్రామ వీధులలో మురికి నీరు నిలవకుండా ప్రధాన కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కార్మికులతో శుభ్రం చేయించి దుర్వాసన విడుదలకుండా బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని గ్రామంలో వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా,మురికి కాలువలు శుభ్రం చేయించడం ప్రజలకు ఇబ్బంది కలవకుండా చూడడం గ్రామ పంచాయతీ పాలకుల బాధ్యత అని అన్నారు.. ఆమె వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి తోపాటు తదితరులు ఉన్నారు.

## బస్సు గ్రామాలకు రావడానికి విద్యుత్ స్తంభాల ఏర్పాటు



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 27, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల, అక్కపల్లి, బుగ్గరాజేశ్వర తండా గ్రామాలకు బస్సు రావడానికి శుక్రవారం డైరెక్టర్ వరుస కృష్ణహరి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగింది. బస్ సౌకర్యం కలిపించాలని సిరిసిల్ల బస్ డిపో మేనేజర్‌కు వారం క్రితం ఆ గ్రామాల సర్పంచ్‌లు శర్వింద్, మదసు స్రవంతి బాబు, అజ్మీర తిరుపతినాయకులు దుమాల, అక్కపల్లి, బుగ్గరాజేశ్వర తండా గ్రామాలకు బస్ వచ్చే విధంగా చూడాలని సిరిసిల్ల డిపో మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. దుమల బ్రిడ్జి దగ్గర రోడ్డుపై విద్యుత్ ఎల్టీ లైన్ వైర్లు కిందికి వుండటంతో పోల్స్ వేపిస్తే బస్ సౌకర్యం కలిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సర్పంచులు వెంటనే సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి దృష్టికి తీసుకెళ్లిగా సెస్ ఎడి, ఏఏఈతో మాట్లాడి విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేశారు. తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కోసం విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వైర్లను పైకి అమర్చిన సెస్ డైరెక్టర్, సెస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎంపి కవిత కేసులో నిర్దోషి అంటూ కోర్టు తీర్పుపై హర్షం

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 27, (జనంసాక్షి) :** కవితను అక్రమంగా జైలుకు పంపిన బిజెపి నాయకులకు తగిన గుణపాఠం తప్పదని, కోర్టులో కవితను నిర్దోషిగా ప్రకటించడం సంతోష కరమని జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు వర్ద సతీష్ కుమార్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో సతీష్ మాట్లాడుతూ బిజెపి నాయకుల కుట్రలకు చరమగీతం పాడే విధంగా రౌస్ రెవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పు మోడీ, అమిత్ షా, బిజెపి నాయకులకు చెంపపెట్టుగా మారిందన్నారు. కవితక్కను 2024 మార్చి 15వ తేది అక్రమ అరెస్టు చేసి 5 నెలల పాటు తీహార్ జైల్లో అక్రమంగా బంధించి రాజకీయంగా దెబ్బతీసే కుట్ర బిజెపి నాయకులు చేశారన్నారు. మోడీ, అమిత్ షా సిబిఐని ఒక పావుల వాడుకున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి సిబిఐ లాంటి స్వతంత్ర ప్రతి పత్తి కలిగినటువంటి సిబిఐ కూడా ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం వలన సిబిఐ, బిజెపి ప్రభుత్వంపై ప్రజల నమ్మకం కోల్పోయే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. బిజెపి నాయకుల్లారా ఇలాంటి నీచమైనటువంటి చర్యలు మానుకొని దేశ ప్రజలకు ఉపయోగపడే విధంగా మీ నిర్ణయాలు ఉండాలన్నారు. సుపరిపాలన కాకుండా అవినీతి పరిపాలన చేయాలని చూస్తే భారత సమాజం మిమ్మల్ని విడిచిపెట్టదని కచ్చితంగా రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పూసల వినయ్, కదిరి భాస్కర్ గౌడ్, పొందుర్తి ఉమేష్, లింగం లింబాద్రి, అశోక్, అనిల్, మల్లేశం, రమేష్‌లు పాల్గొన్నారు.

# శ్రీవాణిలో వైజ్ఞానిక ప్రదర్శన



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** పట్టణములోని శ్రీవాణి విద్యానికేతన్‌లో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థులు వివిధ అంశాలపై ప్రాజెక్టుల తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు నేర్చుకున్న సీడ్ జర్మినేషన్, సోలార్ సిస్టమ్, నీరు, మొక్కలు, నేలలు, వాతావరణం, వ్యవసాయం తదితర అంశాలపై ప్రాజెక్టు రూపంలో పోషకులకు, ముఖ్య అతిధులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రోపెల్ ట్రైనర్ దిలీప్ కుమార్ హాజరై విద్యార్థుల ప్రాజెక్టు నమూనాలను పరిశీలించి మాట్లాడారు. ఈ దశాబ్దంలో చిన్నారులు భవిష్యత్తు కోసం విద్యలో కొత్త విధానాలను ప్రవేశపెడుతున్నారని వెల్లడించారు. చిన్నారులను ఈ విధంగా వారి నైపుణ్యతను ప్రదర్శించడానికి పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులే కారణమని వారిని అభినందించారు. ఆనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గూళ్ల మానస, ఇంచార్జీ అశోక్, సాయిప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## దుబ్బాక, ముస్తాబాద్ ,వేములవాడ, నూతన బస్సు ప్రారంభం

**ముస్తాబాద్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి)**ఎన్నో రోజులుగా ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడకు, దుబ్బాక నుండి ముస్తాబాద్ మీదికే యీ బస్సుల కోసం ఎదురుచూస్తున్న పలు గ్రామాల ప్రజల కల నెరబోతుంది. దుబ్బాక నుంచి 5.30 కు పరమమై రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ సిరిసిల్ల మీదుగా వేములవాడకు చేరుకుంటుంది ప్రతిరోజు ఈ బస్సును మోడ్ ట్రిప్పులు నడుపుతున్నారు. దీంతో 15 గ్రామాల ప్రజలకు రావణ సౌకర్యం కలగడంతో పాటు పుణ్యక్షేత్రం వేములవాడకు వెళ్లేందుకు భక్తులకు సౌకర్యం కలగా కలగనున్నది. అలాగే దుబ్బాక నుంచి వేములవాడ గ్రామాల ప్రజలకు రావణ సౌకర్యం ఏర్పడుతుంది.

## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఉచిత కంటి వైద్య శిబిరం

### డ్రైవర్లు ఆరోగ్యంగా ఉండడానికి వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 27, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం శుక్రవారం పోలీస్ ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్స్ సహకారంతో మండల పరిధిలోని వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శిబిరాన్ని ప్రారంభించి, అవసరమైన డ్రైవర్లకు ఉచిత కళ్లదాలు, మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ డ్రైవర్ల భద్రతే ప్రజల భద్రతని, ప్రతి భద్రతని ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ప్రతి వాహనాదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్పష్టమైన చూపు లేకపోవడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, ద్విచక్ర వాహనం నడిపే సందర్భంలో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు అలసటగా ఉన్నప్పుడు వాహనాన్ని పక్కన ఆపి విశ్రాంతి తీసుకోవాలని ప్రతి మూడు నెలలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్ని మండల కేంద్రాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎస్పి అశ్విని హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అభినయ్‌కు, ఆసుపత్రి యజమాని డాక్టర్ సత్యనారాయణస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి, ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, సిబ్బంది, వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

## గెలుపు, ఓటములు సహజం

### 16వ డివిజన్ కార్పోరేటర్ మందల రమాకిషన్ రెడ్డి



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని 16వ డివిజన్ కార్పోరేటర్ మందల రమాకిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్పందన పాఠశాల పోషకుల స్నేహపూర్వక క్రికెట్ పోటీలు నిర్వహించగా ఆయనతోపాటు 15వ డివిజన్ కార్పోరేటర్ బుర్ర శశికళముత్యాలుగౌడ్‌తో కలిసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ముందుగా క్రీడాకారుల జట్లను పరిచయం చేసుకుని మాట్లాడారు. యువత క్రీడల్లో ముందుండాలని, క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు యువ క్రీడాకారులకు ప్రోత్సాహం కలిగించి, వారి ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయన్నారు. క్రీడారంగ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీ శంకర్, గొడుగు క్రీడాకారులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ విషయంలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

**గంభీరావుపేట ఫిబ్రవరి 27 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో విజిలెన్స్ అధికారులు దినేష్ రెడ్డి ప్రశాంత్ రావు శుక్రవారం రోజు తాసిల్దార్ కార్యాలయంలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు లో భాగంగా ఇండ్ల పంపిణీ లో మిగిలి ఉన్న 38 డబుల్ బెడ్రూం ఇళ్లలో అక్రమంగా ఉంటున్నారని ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు శుక్రవారం రోజు తనిఖీ చేపట్టారు తనిఖీల్లో భాగంగా వారి దగ్గర నుండి ఆధార్ కార్డు ఇల్లు మంజూరు సంబంధించిన పలు వివరాలు లబ్ధిదారులు నుండి సేకరించారు ఇట్టి విషయంపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని అధికారులు తెలిపారు



## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

### యన్ ఆర్ఐ డాక్టర్.గంద్ర విద్యాధరరావు



**మల్లాపూర్ ఫిబ్రవరి27 (జనంసాక్షి)** కన్నా ఊరు పై మమకారంతో అమెరికాలో ఉంటున్న డాక్టర్ విద్యాధరరావు తన నివాసం హైదరాబాద్ లో మన సాతారం శ్రీమంతుడు గంద్ర విద్యధర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసి సాల్వతో సన్మానించడం జరిగింది. ఆయనతో సాతారం లో గల పలు సమస్యల గురించి చర్చించగా స్పందించి ఆయన పాఠశాల మరుగుదొడ్ల గురించి లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది అలాగే గ్రామానికి ఏ అవసరం ఉన్న తాను గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిషన్ గౌడ్ ఉప సర్పంచ్ జగన్ రెడ్డి గ్రామ పెద్ద మనుషులు కట్కం బుచ్చిరెడ్డి కుర్మా చిన్న రెడ్డి జంగం నాగభూషణం పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 (జనంసాక్షి)** ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు.వేములవాడలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులు పరీక్ష వ్రాస్తున్న తిరును,వారి హాజరు,కనీస వసతుల కల్పనను పరిశీలించి,అధికారులతో మాట్లాడారు.ఆమె వెంట తహసీల్దార్ జయంత్ కుమార్, అధ్యాపకులు,సిబ్బంది వున్నారు.

# భౌతిక దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజసం

**●సొంత లారీ కుటుంబ సభ్యులపైనే దాడులా**

**●దాడిలో గాయాల పాలైన లారీ ఓనర్ సంపత్ ను పరామర్శించిన రాష్ట్ర లారీ అసోసియేషన్ నాయకులు**



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** పెద్దపల్లి లారీ అసోసియేషన్ సభ్యులు దాదాపు 200 మంది వచ్చి సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ సభ్యులపై భౌతిక దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని, వెంటనే ఇటువంటి సంస్కృతిని విడనాడి సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలని లారీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వేముల భూపాల్, కొయ్యడ సుధాకర్ గౌడ్ సూచించారు. గురువారం ఇటీవల జరిగిన దాడిలో గాయపడ్డ లారీ ఓనర్ సంపత్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 మంది యూనియన్ సభ్యులం ఉన్నామంటూ, తక్కువ సభ్యులు ఉన్న సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ సభ్యులపై, దౌర్జన్యం భయభ్రాంతులకు గురిచేసి, దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. లోడింగ్ అన్ లోడింగ్ విషయంలో గత కొంతకాలంగా రిజిస్టర్ మెంటెన్ చేస్తున్నామని, కాల్వ శ్రీరాంపూర్ మండలం గత కొంతకాలంగా సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ పరిధిలోని ఉందని తెలిపారు. కేవలం ఐకెపి ఒక్క సెంటర్ మాత్రమే పెద్దపల్లి పరిధిలోకి వెళ్ళగా, మిగతా అన్ని సుల్తానాబాద్ అసోసియేషన్ పరిధిలో ఉన్నా, కాల్వ శ్రీరాంపూర్ మండలం మొత్తం మా పరిధికే వస్తుందని భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యాలకు పాల్పడడం సరికాదని, సుల్తానాబాద్ లారీ అసోసియేషన్కు రాష్ట్ర లారీ అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. లారీ అసోసియేషన్ సభ్యులమందరం కుటుంబ సభ్యులుగా ఉంటుండగా, పెద్ద పెల్లికి చెందిన వ్యక్తి లేనిపోని మాటలు చెప్పి మిగతా వారిని సుల్తానాబాద్ అసోసియేషన్ పై ఉసిగొల్పడం సరికాదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే కూర్చుండి సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలని సూచించారు. లోడింగ్ అన్లోడింగ్ విధానం పాత పద్ధతిలోనే నడుస్తోందని, కాలువ శ్రీరాంపూర్ లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందన్న ముందస్తు చూపుతోనే ఇలాంటి దాడులకు పాల్పడడం శోచనీయమన్నారు. దాడిలో గాయాల పాలైన సంపత్ కుటుంబానికి అండగా ఉంటామని వేముల భూపాల్ కొయ్యడ సుధాకర్ గౌడ్ స్పష్టం చేశారు. పోలీసులు విచారణ చేసి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. పిడిఎఫ్ బియ్యంతో పాటు ఎస్కేలు తదితర లోడింగ్ అన్లోడింగ్ వ్యవస్థ మొత్తం సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ పరిధిలో ఉందని అది గమనించాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో లారీ అసోసియేషన్ నాయకులు సభ్యులు కనవేణ సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కష్టంతో కాకుండా, ఇష్టంతో చదవాలి మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే, ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని, మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య తెలిపారు.యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష పాడ్స్ అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే వారికే ఉద్యోగాలు త్వరగా వస్తాయని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని మంచి విద్యావంతులు కావాలని విద్యార్థులకు సూచించారు. గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదివిన విద్యార్థులు 100 కు 100% ఉత్తీర్ణులు అయ్యారని, ఈసారి కూడా ప్రతి ఒక్క విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టం తోటి చదివి ఉత్తీర్ణులు కావాలని కోరారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఇప్పుడు ఉన్న కొద్ది సమయంలో చదువు మీదనే దృష్టి సాదించాలని వేరే వాటిపై ఆలోచన ఉండకుండా చూడాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సాహం ఇస్తున్నామని, అన్ని విధాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, పతాంజలి యోగ గురువు ఎల్ల మల్లేశం ఫౌండేషన్ సభ్యులు దేవ సాని సన్నీ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సాగర్,పాల్గొన్నారు.

## డ్రైవర్లు రోడ్డు భద్రత నియమ నిబంధనలను విధిగా పాటించాలి

- **మెరుగైన కనుచూపు కోసం కంటి పరీక్షలు**
- **పోలీస్, లయన్స్, లారీ,వ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చికిత్సలు**
- **సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి**



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** మెరుగైన కంటి చూపు కలిగి ఉన్నటువంటి, లారీ,వ్యాన్ అసోసియేషన్ ఓనర్లు డ్రైవర్లు విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ లో లారీ ఓనర్స్ డ్రైవర్ వ్యాన్ ఓనర్స్ డ్రైవర్స్ లయన్స్ క్లబ్ పోలీసుల ఆధ్వర్యంలో మెరుగైన కంటి చూపు కోసం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో సుల్తానాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ తో సంయుక్తంగా ఓనర్లు, డ్రైవర్లకు కంటి పరీక్షలను నిర్వహించారు.దూరం దగ్గరి చూపును పరిశీలించి ఉచితంగా కంటి అద్దాలను సీఐ,సుబ్బారెడ్డి, ఎస్సై లు చంద్రకుమార్, అశోక్ రెడ్డి అందజేశారు.అవసరమైన వారికి కంటి ఆపరేషన్లను సైతం ఉచితంగా రేకుర్తి కంటి ఆసుపత్రిలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్క డ్రైవర్ ఓనర్లు మెరుగైన చూపును కలిగి ఉండి, తమ తమ కుటుంబం వారిపైనే ఆధారపడి ఉందని గుర్తించాలని అన్నారు. ప్రతి ఒక్కరు నిబంధనల ప్రకారం రోడ్డు నియమాలు పాటించాలని తెలిపారు. నిబంధనలను అధిగమించి ప్రయాణాలు కొనసాగిస్తే ప్రమాదాలకు గురైతే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని విధిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన నియమాలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు చంద్రకుమార్,అశోక్ రెడ్డి,లారీ ఓనర్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,కంకణాల తిరుపతి,లయన్స్క్లబ్ అధ్యక్షులు,సర్పంచ్,జూపల్లి తిరుమలరావు,కనవే న సతీష్, సుధీర్ రావు,గుర్రం కనక భూషణం,రాజిరెడ్డి, రమేష్,గుర్రాల శ్రీనివాస్,మోజీద్, సమీర్,రమేష్ రావు,ముజ్జు,ఈసారపు రవి,శ్యామ్, మున్నాభాయ్,శేఖర్,ఆంజనేయులు,రాములు,లయన్స్ క్లబ్ సభ్యులు రేకుర్తి కంటి వైద్య సిబ్బంది లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## గట్టెపల్లి గ్రామ పంచాయతీ-వార్డ్ సభ్యుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగింపు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** మండలం లోని గట్టెపల్లి గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని మండల అభివృద్ధి అధికారి దివ్యదర్శనరావు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, నిధుల వినియోగం, గ్రామ సభల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్ మండల అభివృద్ధి అధికారి దివ్యదర్శనరావు చేతుల మీదుగా గట్టెపల్లి గ్రామ వార్డ్ సభ్యులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన వార్డ్ సభ్యులు, శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని గ్రామాభివృద్ధి కోసం వినియోగిస్తామని, ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిపాలనను మరింత బలోపేతం చేయడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు.గట్టెపల్లి గ్రామ పంచాయతీ ప్రజల సహకారంతో అభివృద్ధి దిశగ ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 10 వ, తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులను అందజేసిన సర్పంచ్ ప్రవీణ్



**ఎలిగేడు,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** మండలం కేంద్రంలో శుక్రవారము ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో, గ్రామంలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్లో చదువు తున్న పదో తరగతి చదువు తున్న విద్యార్థినీ ,విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ,పెన్నులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్, మాట్లాడుతూ చదువు అనేది జీవితంలో ఎంతో ముఖ్యమని చదువుతోనే ఎంతో విలువ పెరుగుతుందన్నారు.తల్లిదండ్రులు మీ గురించి అనేక బాధలు కష్టాలను ఎదుర్కొంటు మిమ్ములను చదివిస్తున్నారన్నారు.విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల పేరును నిలబెట్టాలని తెలిపారు.పరీక్షలు ఉండడం వలన విద్యార్థులు పరీక్ష మీద దృష్టి సారించి ఉత్తమ మైన ఉత్తీర్ణత సాధించాలన్నారు.జిల్లా ,మండలం స్థాయిలో ప్రథమ లో ఫలితాలు సాధించిన విద్యార్థులను అన్నీ రకాలుగా ఆదుకుంటామన్నారు.పరీక్షా ప్యాడులు ,పెన్నులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రావు,వార్డు సభ్యులు నరేందర్,రమేష్,మధూకర్,రాకేష్,నాయకులు సత్యం,మహేందర్, తిరుపతి,అనిల్ ,సుమన్,రాకేష్,అజయ్,సతీష్,సురేష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనికి చేసిన ఏఇఓ. లావణ్య

**మల్లాపూర్, ఫిబ్రవరి 27(జనంసాక్షి)** మండలంలోని చిట్టాపూర్ రేగుంట సిరిపూర్ గ్రామాలలో పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. సరైన ధ్రువపత్రాలను లేనందున లింగారెడ్డి ఫర్టిలైజర్ లో లక్ష యాభై వేల రూపాయలు రాహుల్ ఫెర్టిలైజర్ రేగుంట నందు 12,150 రూపాయలు సిరిపూర్ రైతు డిపో సిర్పూర్ 4500 రూపాయల విలువైన పురుగుమందులను నిలుపుదల చేయుటకు నోటీసు జారీ చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా అనుమతి పత్రాలు అన్ని కూడా అందరికి కనిపించేవిధం గా గోడకు తగిలించివలెనుస్టాక్ బోర్డ్ తప్పనిసరిగా వ్రాయాలి స్టాక్ రిజిస్టర్ ప్రతి రోజు వ్రాయాలిప్రతి రైతుకు తప్పనిసరిగా నగదు బిల్ ఇవ్వవలెనుప్రతి నెల ఒకటవ తేదీన మీ క్రయవిక్రయాలను వ్రాత పూర్వకంగా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వవలెనుబిల్లులో రైతు సంతకాలు తీసుకోవాలి అని తెలిపారు.



## మహిళా గురుకుల డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థుల అత్యుత్తమ విజయాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 (జనం సాక్షి)**తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాల కామారెడ్డి విద్యార్థినులు షీ ఫర్ స్టెమ్ కల్పనా కార్యక్రమంలో అత్యుత్తమ విజయాలు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల నుండి ఇద్దరు విద్యార్థినులు బి. నిచిత,బి. అనిత ప్రతిష్టాత్మక పురస్కారాలు అయిన స్టెల్లార్ సిల్వర్ స్కాలర్‌షిప్‌లను 5,000 చొప్పున సాధించారు. మరియు కళాశాలకు 2 లాప్‌టాప్‌లు పురస్కారంగా లభించాయి. అంతేకాకుండా ఆరుగురు విద్యార్థినులు ప్రతిష్టాత్మక కల్పనా యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ కి ఎంపికయ్యారు. యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లో ఎంపికైన విద్యార్థినులు బి. నందిని ఐ. శ్రీజ,పి. రాజేశ్వరి,కె. ప్రియాంక,బి. నిచిత,బి. అనిత. ఈ విజయాల సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి,వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి మరియు అధ్యాపక వర్గం విద్యార్థినులను, మార్గదర్శకత్వం చేసిన అధ్యాపకురాలు డాక్టర్. ఉజ్మాసుల్తానా ను అభినందించారు. విజయం సాధించిన విద్యార్థినుల కృషి, పట్టుదల మరియు శాస్త్ర సాంకేతిక రంగాలపై వారికి గల అభిరుచి ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఆరోరా ఇంజనీరింగ్ కళాశాల భూముల విషయంలో జరిగిన అక్రమాలకు పూర్తి బాధ్యత ఎమ్మెల్యే దే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 (జనం సాక్షి)**అరోరా ఇంజనీరింగ్ కళాశాల భూముల విషయంలోజరిగిన అక్రమాలకు పూర్తి బాధ్యత ఎమ్మెల్యే వెంకటరా మరెడ్డి దేనని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆరోర ఇంజనీరింగ్ కళాశాలకు కేటాయించిన భూములను సందర్శించడం జరిగింది.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల పరిరక్షణకై ఆనాడు విద్యార్థి సంఘాలు ఆమరణ నిరాహార దీక్ష చేసిన సందర్భం గుర్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల భూములలో ఏర్పాటుచేసిన అరవర ఇంజనీరింగ్ కళాశాల భూములను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఆనాడు డిగ్రీ కళాశాల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేశామని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం. ఎలాంటి తీర్మానం లేకుండా కామారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ లో మీ పేరు ఎలా వచ్చిందో తెలిపారు అన్నారు. మీరు అరోరా కాలేజీ సంబంధించిన వ్యక్తులను సొసైటీలో ఏ విధంగా చేర్చారనిఅన్నారు. ఇంజనీరింగ్ కళాశాల పేరుతో యూకో బ్యాంకులో భూమిని తాకట్టు పెట్టి లోను తీసుకున్నది వాస్తవం కాదా ,బ్యాంకు వాళ్లు కళాశాల భూములను సీజ్ చేయడానికి వచ్చినప్పుడు మీరు ఎందుకు స్పందించలేరు. మీ నాన్న దగ్గర ఉండాల్సిన కళాశాల ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యం చేతులకు ఎలా వెళ్ళిందని అన్నారు. నేను మెంబర్ గా ఉన్నప్పుడు డిగ్రీ కళాశాల ఆస్తుల విషయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని చెప్తున్న మీరు, అరోరా ఇంజనీరింగ్ కళాశాల విషయంలో లోన్ లేపింది వాస్తవం కాదా. మీరు ఎందుకు వ్యతిరేకించలేరు అన్నారు. అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో మీ వాటా ఎంత ఉంది అది బహిర్గతం చేయాలన్నారు. డిగ్రీ కళాశాల భూములలో కబ్జా చేసిన ప్రతి దాన్ని సందర్శించి ప్రజల వాస్తవాలను బయట పెడతామన్నారు. ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని డిగ్రీ కళాశాల స్వాధీనం చేసుకొని వసతి గృహాలుగా ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో ఆజాద్, సందీప్ కుమార్, జీవియం విఠల్, వినోద్, ,సోఫియన్, డేవిడ్, రాహుల్, పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏవో, ఏడిఓ



**కథలాపూర్, ఫిబ్రవరి 27(జనం సాక్షి** )కథలాపూర్ మండలంలోని వ్యవసాయ అధికారి ఏవో, ఏడి ఓ.ఆధ్వర్యంలో కథలాపూర్ తాండ్రయాల, గంభీర్ పూర్ ఫర్టిలైజర్ షాపులు తనిఖీ చేయడం జరిగింది పురుగుల మందులకు సంబంధించి ఎటువంటి పిసిలు అందుబాటులో లేవు ఇట్టి పీసీలు లైసెన్స్ ఆమెండ్ మెంట్ కాలేదు స్టాకు రిజిస్టర్లు సరైన వివరాలు నమోదు చేయనందువలన రుద్ర ఫర్టిలైజర్స్ ఉన్నటువంటి పురుగుల మందుల కు మొత్తం స్టాకు స్టోప్ సేల్ నిలిపివేయడం జరిగింది 15 రోజుల క్రితం లైసెన్స్ రద్దు చేయడం జరిగింది. రైతులు ఎవరు కొనవద్దని డీలర్ కు నోటీసు ఇవ్వడం జరిగింది భూసా రమేష్ నోటీస్ ఇవ్వడం జరిగింది.

## వికసిత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనాలి

### మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్




**గోదావరిఖని, జనంసాక్షి :**మార్చి 5వ తేదీన గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నిర్వహించబోయే పెద్దపల్లి జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026 కార్యక్రమానికి చెందిన గోడ పత్రికను ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.నరేందర్ శుక్రవారం విడుదల చేశారు. మెడికల్ కాలేజీ విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారత దేశం లోని యువత దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విద్య, వైద్య ఆరోగ్య, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, రాజకీయ మరియు ఆర్థిక అంశాల గురించి తెలుసుకుంటూ దేశ అభివృద్ధి లో అందరూ తమవంతు సహకారాన్ని అందించాలని అన్నారు. ప్రభుత్వాలు నిర్వహించే మంచి కార్యక్రమాలలో ప్రభుత్వ సంస్థలలో చదువుకునే విద్యార్థులు అందరూ పాల్గొని వారి అభిప్రాయాలు వ్యక్తపరచాలన్నారు. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న ఏ.సాంబశివ రావు మాట్లాడుతూ కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ వారు జిల్లా స్థాయి పోటీలకు ఇచ్చిన టాపిక్ యాభై సంవత్సరాల అత్యవసర పరిస్థితి, భారత ప్రజాస్వామం నేర్చుకుంటున్న పాఠాల గురించి వివరించారు. ఈ పోటీలో 18 సంవత్సరాలు నిండి 25 సంవత్సరాల లోపు వారు ఎవరైనా పాల్గొనవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ మూడు నిముషాల పాటు మాట్లాడవచ్చన్నారు. పోటీదారులు తెలుగు / హిందీ / ఇంగ్లీష్ మొదలగు ఏదైనా ఒక భాషలో మాట్లాడవచ్చన్నారు. ఈ పోటీలో పాల్గొనదలచిన వారు మొదటగా మై భారత్ పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. మార్చి నెల 5వ తేదీన ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడేవారికి ప్రయాణ ఖర్చులు నిమిత్తం వంద రూపాయలు, (ప్రమాణ పత్రం) పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇస్తారని చెప్పారు. ఇలా పెద్దపల్లి జిల్లా స్థాయి పోటీలో పాల్గొన్న వారిలో నుండి మంచి ప్రతిభ కనబరిచిన ఐదుగురిని ఐదుగురు సభ్యుల న్యాయ నిర్ణేతల బృందం రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక చేస్తుందన్నారు. గోడ పత్రిక విడుదల కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్స్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అటుపిమ్మట లెఫ్టినెంట్ బి.తిరుపతి ప్రచార కమిటీ బృందం డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ వి.నరేష్ సుల్తానాబాద్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బిసి సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల, పెద్దపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో పాటు, ట్రినిటీ, గాయత్రి కళాశాలను సందర్శించి పబ్లిసిటీ మెటీరియల్ ని (కరపత్రాలను) పంచి, కార్యక్రమం గురించి వివరించారు. డాక్టర్ ఏం. నరేష్ నేతృత్వంలోని రెండో ప్రచార కమిటీ సభ్యుల బృందం డాక్టర్ కిరణ్మయి, వాలంటీర్లు ఓం ప్రకాష్, వైశాలి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ని సందర్శించి మెడికోలకు కరపత్రాలు పంపిణీ చేసి కార్యక్రమం గురించి వివరించారు.

## నయవంచనతో దివ్యాంగుల గొంతుకోసిన కాంగ్రెస్ ప్రభుత్వం:సుజాత సూర్యవంశీ



**బోధన్, ఫిబ్రవరి 26 ( జనంసాక్షి ) :** రేవంత్ సర్కార్ నయవంచనతో దివ్యాంగుల గొంతు కోసిందని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకురాలు సుజాత సూర్య వంశీ ఆరోపించారు. శుక్రవారం బోధన్ మండలం బెల్లాల్ గ్రామంలో జాతీయ నాయకుంాలు సుజాత సూర్యవంశీ గారి ఆధ్వర్యంలో జరిగినటువంటి దివ్యాంగుల వయోవృద్ధుల ఒంటరి మహిళ గీత కార్మికుల చేయూత పెంచందారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినా కానీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా దివ్యాంగులకు 4000 నుండి 6000 పెంచాలని వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 పెన్షన్ ఇస్తానని మాట ఇచ్చి ఇప్పుడు దివ్యాంగులకు మొండి చేయి చూపిస్తున్నటువంటి రేవంత్ సర్కారు ఈ నయవంచనతో మమ్మల్ని మభ్య పెట్టాలని ఆలోచనతో మాకు ఇస్తానన్న పెన్షన్ను దశలవారీగా ఇస్తామని చెప్పి ఇప్పుడు మళ్లీ మాయమాటలతో మమ్మల్ని మోసం చేయాలని చూస్తున్నాడు పెన్షన్ మాకు దివ్యాంగుల కుటుంబాలకు జీవనోపాధి కానీ ఈ ప్రభుత్వం మా జీవనోపాధిని కాలదొక్కి వారి ప్రభుత్వాన్ని నడిపించాలని చూస్తున్నారు మా ఫ్రెండ్షిప్ పై వాళ్ళు బతకాలని చూస్తున్నారు ఇది ఎంతవరకు న్యాయము అధికారులు ప్రభుత్వాలు గుర్తించాలని గత సంవత్సరంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు ' జాతీయ అధ్యక్షురాలు అన్ని జిల్లాలలో ఉన్నటువంటి వికలాంగులను ఒక తాటిపై నడిపించి మా వికలాంగులకు న్యాయం చేయాలని చూపుతానని చెప్పి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది కావున ఈ దశలవారీగా కాకుండా పూర్తి పెన్షన్ ఇవ్వాలని మేనిఫెస్టో డిమాండ్ ప్రకారమే ఇవ్వాలని అదేవిధంగా పూర్తిగా అంగవైకల్ ఉన్నటువంటి దివ్యాంగులకు 15000 రూపాయలు ఇస్తామనిచెప్పి ఇవ్వడం లేదు అది కూడా మాకు ఏ రోజైతే ప్రభుత్వం ఏర్పడిందో అప్పటినుండి మొత్తం మా పెన్షన్ను కట్టించి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా అయితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ ఇస్తుందో అదే విధంగా తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా ఇవ్వాలని చెప్పి ఈ ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తున్నాము ఇది ఏప్రిల్ వరకు చేయకపోతే ఆపై చర్యలు ఏ విధంగా ఉంటాయో అంతుచిక్కని విధంగా ఉంటాయని చెప్పి ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బీరప్ప ఉపాధ్యక్షులు సలీం జిల్లా మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు వికలాంగులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యమే లక్ష్యం: వార్డు సభ్యులకు దిశా నిర్దేశం



**జనం సాక్షి రాయికల్** :రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదు రోజులుగా 2వ బ్యాచ్ 18 గ్రామాల వార్డ్ సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి రాయికల్ ఎంపీఓ సుష్మా ముఖ్య అతిథిగా హాజరై వార్డు సభ్యులు గ్రామ అభివృధి లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. శిక్షకులు దేవదాస్ మాట్లాడుతూ వార్డ్ సభ్యులు తమ పరిధిలోని సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరిం చడంలో వారి భాధ్యతను, త్రాగునీరు, పారిశుధ్యం, మరియు వీధి దీపాల నిర్వహణలో వార్డు సభ్యుల పాత్రను వివరించారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో వార్డ్ సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సహా శిక్షకులు కృష్ణ చైతన్య, తిరుపతి, నరేష్ పాల్గొన్నారు ఈ 5 రోజుల శిక్షణ వల్ల నిధుల వినియోగం, ప్రజల జీవన నాణ్యత పెంచడం కోసం ఏమి చెయాలి, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ ప్రణాళికను ఎలా సిద్ధం చేయాలనే విషయాలపై స్పష్టత వచ్చింది అని శిక్షణ పొందిన భూపతిపుర్ వార్డు సభ్యులు శ్రీమతి మగ్గిడి సంధ్య తెలిపారు.

## డీ.ఎడ్ (డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ రద్దు చేయడం సరికాదు

**కమ్మరపల్లి ఫిబ్రవరి 27(జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ విద్యా కమిషన్ సమర్పించిన ప్రతిపాదనలో డి.ఎడ్ డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ కోర్స్ రద్దు చేయాలని సిఫార్సు చేయడం సరికాదని డి.ఎడ్, డిఎస్సి అభ్యర్థుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి .కమల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యా విధానాలు 2026 లో ప్రతిపాదన లో డీ.ఎడ్ డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ రద్దు చేసి పూర్వ ప్రాథమిక పాఠశాలలో బీ.ఎడ్ పి.జి ఉండాలని విద్యా కమిషన్ సభ్యుల అవి వేకం అన్నారుడీఎడ్ అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తే అవగాహన రాహిత్యంతో మన రాష్ట్రనీలో డి. ఎడ్ ను రద్దు చేయాలని సిఫారసు చేయడం సరికాదని అన్నారు .రాష్ట్ర ప్రభు త్వం స్పందించి విద్య కమిటీ ఇచ్చిన డి.ఎడ్ రద్దు ప్రతిపాదనను రద్దు డిమాండ్ చేశారు.

# కాసులపల్లె గ్రామంలో పలిగిన నీటి పైపు లైన్ మరమ్మత్తు

## సర్పంచ్ గద్దల రాజశేఖర్

**పెద్దపల్లి,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :**



పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామ సర్పంచ్ గద్దల రాజశేఖర్ శుక్రవారం గ్రామంలోని నీటి పైప్ లైన్ పగిలిపోయిందని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి పగిలిన పైప్ లైన్ మరమ్మతు చేసి గ్రామంలో నీటి సరఫరా యధావిధిగా నడవడంతో గ్రామస్తులు సర్పంచిని అభినందించారు. తమ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సర్పంచ్ గా బాధ్యతాయుతంగా గ్రామంలో సమస్య లేకుండా కృషి చేస్తా అన్నారు.

# వార్డు ప్రజల రుణం తీర్చుకోలేనిది

## మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :**

వార్డు ప్రజల రుణం తీర్చలేనిదని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక నాలుగవ వార్డులో వార్డు కౌన్సిలర్ గా ఘనవిజయం సాధించిన సందర్భంగా వార్డు లోని మహిళ లందరినీ స్థానిక వార్డు మాజీ జెడ్పిటిసి ఆయిల రమేష్, నాయకులు పేగడ పరశు షరాము లు తో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దివంగత బిరుదు రాజమల్లు తనయుడిగా తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉండి మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు అందరి ఆమోదంతో ఎన్నికయ్యానని ప్రజల రుణం తీర్చుకోలేనిదని మున్సిపల్ తో పాటు వార్డులో ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని వార్డు తోపాటు మున్సిపల్ లో ఎమ్మెల్యే సహకారంతో నిధులు వెచ్చించి అభివృద్ధి చేపడుతానని అన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వార్డు మహిళల తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ఏర్పాటు!!

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పార్టీ ఏదైనా కులం మతం ఏదైనా మనమందరం ఒకటేనన్న భావాన్ని చాటి చెప్పడం గొప్ప. బిజెపి పార్టీ కౌన్సిలర్ గా గెలిచిన ముస్లిం మైనార్టీలతో సఖ్యత కొనసాగించడం, మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ ఆదర్శంగా నిలుస్తున్నారు.



# హుస్నాబాద్ లో ఘనంగా వెంకటేశ్వర జ్యువేలర్స్ ప్రారంభోత్సవం

○ సద్వినియోగం చేసుకోవాలన్న బాలాజీ అన్నపూర్ణ ట్రస్ట్ అధ్యక్షులు రాచమల్ల ప్రసాద్..

○ బంగారం,వెండి హోల్ సేల్ లో విక్రయిస్తున్నామన్న ప్రొఫెటర్ చందా శ్రీనివాస్..

**చిగురుమామిడి ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**



అందరికీ అందుబాటులో ఉండే విధంగా హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన వెంకటేశ్వర జూవెల్లర్స్ ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ బాలాజీ అన్నపూర్ణ ట్రస్ట్ అధ్యక్షులు రాచమల్ల ప్రసాద్ కోరారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో సైదాపూర్ సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపారవేత్త చందా శ్రీనివాస్ ఏర్పాటుచేసిన వెంకటేశ్వర జ్యువెలర్స్ ను శుక్రవారం అతిథుల సమక్షంలో పెద్ద ఎత్తున ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు అతిథులు మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో జ్యువెలరీ షాప్ ప్రారంభోత్సవం కావడం పట్ల హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజలు బంగారంతో సమానంగా వెండి నగలపై మరింత ఆసక్తి కనబరుస్తున్నారని వెల్లడించారు. వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా డిజైన్లు వారి బడ్జెట్లో అందించే దిశగా పనిచేస్తున్నామని ప్రొఫెటర్ చందా శ్రీనివాస్ తెలిపారు. ఆర్డర్ పై వెండి,బంగారం హోల్ సేల్ ధరలకే విక్రయిస్తూ,హాల్ మార్క్ ఆభరణములు గ్యారెంటీగా తయారుచేసి ఇస్తామని శ్రీనివాస్ చెప్పారు. ఈ సువర్ణ అవకాశాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చందా శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మా రవీందర్, కౌన్సిలర్లు ఆకుల రజిత వెంకన్న,గదేపాక రవీందర్,వాల సుప్రజ నవీన్,మాజీఎంపీపీ సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి,కామిని వీరేశం,మాజీ సింగిల్ విండో చైర్మన్ లు బొలిశెట్టి శివయ్య,బిల్లా వెంకట్ రెడ్డి,అతిథులు పందిళ్ళ శంకర్, చొల్లెటి శంకరయ్య, తణుకు ఆంజనేయులు,బెజగం శ్రీనివాస్, ఐలేని మల్లికార్జున్ రెడ్డి,పచ్చిమట్ల రవీందర్ గౌడ్,కొత్త శ్రీనివాస్,బాలకృష్ణయ్య, దొమ్మటి రమేష్,మాడిశెట్టి వెంకన్న,అల్లాడి రాజు,బొమ్మగాని రాజు గౌడ్,పెద్దపల్లి రవీందర్ పటేల్,వాసవి కార్పొరేషన్ సభ్యులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల గురించి జాతీయ ఎస్ టి కమీషన్ మెంబర్ వినతి

**- జిల్లా గిరిజన నాయకులు బానవత్ తిరుపతి నాయక్, హపవత్ గంగాధర్ నాయక్**

**జనం సాక్షి రాయికల్ :**



జగిత్యాల జిల్లా బిజేపీ గిరిజన మోర్చ ఆధ్వర్యంలో జాతీయ ఎస్ టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ గారినీ మర్యాద పూర్వకంగా కలిసి జగిత్యాల జిల్లా గిరిజన ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని మరియు దర్తి అభాధి స్కీమ్ లో సెలెక్ట్ అయినా ధావన్ పెల్లి, బోర్నపెల్లి గ్రామంలో వివిధ పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా గిరిజన నాయకులు బానవత్ తిరుపతి, హపవత్ గంగాధర్ మరియు సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్ తదితరులు పాల్గొనారు..

### కునారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బీ) అప్రోచ్ రోడ్డు

# పనులు వేగవంతం చేయాలి

## పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ పనులు పర్యవేక్షించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని అన్నారు. అండర్ పాస్ పనులు నెల రోజుల లోపు పూర్తి చేయాలని, ఆర్.ఓ.బి పూర్తయ్యే లోపు అప్రోచ్ రోడ్డును కూడా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని రైల్వే శాఖ అధికారులను, ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్ డబీ భావ్ సింగ్,పెద్ద పల్లి ఆర్డిఓ బి.గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యం నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు పరిహారం కోసం నిధులు కేటాయించండి

**రామడుగు(జనంసాక్షి):**



గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్‌ను పూర్తి చేసి, భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో తనకున్న చిత్తశుద్ధిని మరోసారి చాటుకున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. నారాయణపూర్ రిజర్వాయర్ భూ సేకరణ చేసి, నిర్వాసితులకు పరిహారం అందజేయడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా నారాయణపూర్ భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడానికి ఇప్పటికే ప్రభుత్వం నుండి రూ. 23.50 కోట్లను మంజూరు చేయించారు. శుక్రవారం మంత్రి ఉత్తమ్‌ను మరోసారి హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నారాయణపూర్ రిజర్వాయర్ పరిహారం కోసం మరో రూ. 20 కోట్లు మంజూరు చేయాలని కోరారు. పరిహారం మంజూరుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం, పాలకులు నారాయణపూర్ ముంపు బాధితులను పట్టించుకోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నారాయణపూర్ నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిర్వాసితులకు పరిహారం చెల్లించడానికి రూ. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకువెళ్లి మరో రూ. 20 కోట్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకొని వారికి న్యాయం చేస్తామని తెలిపారు. కాగా పరిహారం మంజూరుకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల భద్రతకే పోలీసుల కృషి

## మద్యం మత్తు వద్దు, సురక్షిత ప్రయాణమే లక్ష్యం

○డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 119 మందికి కోర్టు శిక్షలు 1,18,100/- జరిమానా విధింపు
○17 మందికి ఒక రోజు జైలు శిక్షతో పాటు జరిమానా విధింపు
జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర











**మారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 (జనంసాక్షి)** జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతూ, అనేక ప్రాణనష్టాలు మరియు కుటుంబాల దుఃఖాలకు కారణమవుతున్న నేపథ్యంలో, కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కోర్టులో హాజరు పరుస్తున్నారు. శుక్రవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 119 కేసులు నమోదు కాగా, కోర్టు ద్వారా 1,18,100/- జరిమానా విధించబడింది. పోలీస్ స్టేషన్ వారీగా కామారెడ్డి ? 49 కేసులు 12 మంది జైలు, దేవునిపల్లి ? 8 కేసులు 1 జైలు, భిక్నూర్ ? 21 కేసులు, బీబీపేట ? 2 కేసులు 1 జైలు, దోమకొండ ? 5 కేసులు 2 మంది జైలు, సదాశివనగర్ ? 4 కేసులు, తాడ్వాయి ? 1 కేసు, ఎల్లారెడ్డి ? 5 కేసులు, నాగిరెడ్డిపేట్ ? 1 కేసు 1 జైలు నమోదు అయ్యాయి. వీరిలో మొత్తం 17 మందికి ఒక రోజు జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం మీ ప్రాణాలకు మాత్రమే కాదు, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతుంది. మీ కుటుంబం మరియు సమాజ భద్రతను దృష్టిలో ఉంచుకొని మద్యం మత్తులో వాహనం నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. సురక్షిత ప్రయాణం కల్పించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# రజక బిడ్డ మృతికి కారకులైన వారిని వెంటనే బహిరంగంగా ఉరితీయాలి..

○ బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం ఇచ్చి ఆదుకోవాలి..
○ రజక సంఘం జిల్లా నాయకులు ఎనగందుల శివకుమార్ డిమాండ్..



**చిగురుమామిడి ఫిబ్రవరి 27(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో రజక కులస్తులపై జరిగిన దాడి ఘటనలో చిన్నారిపై దాడి చేసి హత్య చేసిన దుండగులను వెంటనే బహిరంగంగా ఉరితీసి,దేశంలో మరెక్కడా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రజక సంఘం జిల్లా నాయకులు ఎనగందుల శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు.పసిపాప ప్రాణాలను బలిగొన్న వారిని, అక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని శివకుమార్ డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందించి,వారి కుటుంబానికి రక్షణ కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. తెలంగాణలో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగడం బాధాకరమని,ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని శివకుమార్ కోరారు. పసిబిడ్డతో దైవదర్శనానికి వెళ్తే కులం పేరుతో దూషించి దాడి చేసి కొట్టడం బాధాకరమని శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.మృతి చెందిన చిన్నారికి నివాళులు అర్పిస్తూ, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కి మంత్రి పొన్నం కౌంటర్




○న్యాయస్థానాల పట్ల గౌరవం ఉన్న వ్యక్తి అలా మాట్లాడరు
○మేము వ్యక్తిగతంగా ఎవరికి వ్యతిరేకం కాదు
○రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల తర్వాత ఆ స్థలం ప్రభుత్వం అని చెప్పిన తర్వాత అక్కడ ఉన్న భూమిలో అక్రమంగా ఉన్నవారిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, సదరు కోర్టు తీర్పు పేపర్లు కేంద్ర మంత్రి కి పంపిస్తామని, రాజకీయ ఆరోపణలు చేసేటప్పుడు బాధ్యతగా చేయాల్సి ఉంటుందని, బండి సంజయ్ కుమార్ కు ఆ విషయం పట్ల అవగాహన లేకుండచ్చు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కి కోరుతున్న నివేదిక కోర్టు తీర్పు కేంద్ర మంత్రి కి పంపిస్తే దానిపట్ల అవగాహన వస్తుందని, రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందుల్లో ఉన్న మాట తెలుసు అని ఒక కాళేశ్వరానికి సంబంధించిన రుణభారంలో ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో 48 వేల కోట్లు కిస్తీలు కట్టిందని రెండు బడ్జెట్లలో కేంద్రం నుండి రూపాయి నిధులు ఇవ్వలేదన్నారు. ఫెడరల్ సిస్టంలో తెలంగాణ తీర్చిన వయసు గల రాష్ట్రం ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నాయని పక్కనున్న ఆంధ్రప్రదేశ్ కి ఇచ్చే విధంగా నిధులు కాకపోయినా అందులో సగం అయిన తెలంగాణ కు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణ ను ఆదుకోవాలనే ప్రయత్నం చేయాల్సిన కేంద్ర మంత్రి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాన్ని విమర్శిస్తే అంతకన్నా దౌర్భాగ్యం లేదని తెలంగాణ మీద వివక్షపూరితంగా కక్షపూరితంగా వ్యవహరిస్తున్న బిజెపి మోసం పై ప్రజలకు జవాబు చెప్పాలని తెలంగాణ రాష్ట్రం నుండి మనం కడుతున్న పనులు వచ్చే నిధులు పై తెలియజెప్పాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని కేంద్రమంత్రిని కోరుతున్ననని రైతు భరోసా తో పాటు ఎన్నికలకు సంబంధించిన అన్ని హామీలు విఫలం కాకుండా అమలు చేస్తున్నామని కోర్టు తీర్పు ఎవరైనా గౌరవించాల్సిందే అక్కడ కేజ్రీవాల్ ఇక్కడ కవిత రాజకీయ కక్ష సాధింపు ధోరణి లో బిజెపి టాప్ అని కవితకి కోర్టులో పూర్తిగా క్లీన్ చిట్ వచ్చినా ఒక అపవాదు మాత్రం ఉందని దానికి సంబంధించి తరువాత ప్రజలు చెప్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# కరీంనగర్ జిల్లా ఆస్పత్రికి కేంద్రం నిధులే ఊపిరి పోస్తున్నాయి

## వెంటిలేటర్ పై ఉన్న ఈ ఆసుపత్రికి ఎన్ హెచ్ ఎం నిధులు ప్రాణం పోస్తున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీగా ఉన్నప్పటి నుంచి ఇప్పటిదాకా కరీంనగర్ జిల్లా ఆసుపత్రిలో పేద రోగుల వైద్యానికి ఉపయోగపడేఆధునిక పరికరాలను అందించడంలో తన వంతు సహకారాన్ని సంపూర్ణంగా అందిస్తున్నానని, పేదలకు మరింత మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్లోని జిల్లా ఆసుపత్రిలో సిఎస్ఆర్ నిధులతో అందించిన వైద్య ఉపకరణాలని ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇక్కడ వైద్య సేవలు మరింత నాణ్యంగా అందించేందుకు ఎన్టిపిసి సహకారంతో ఉపకరణాలను అందించానని తెలిపారు. ఇంకొన్ని పరికరాలు కావాలని స్థానిక ఆసుపత్రి వర్గాలు కోరారని త్వరలోనే వాటిని అందించడానికి చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. కరోనా సమయంలో ధైర్యంగా పిపిఈ కిట్ వేసుకొని ఆసుపత్రి మొత్తం తిరిగానని, అప్పటి వైద్యులు, సిబ్బందికి కొండంత మనోధైర్యాన్ని అందించాననే విషయాన్ని గుర్తు చేశారు. ఫ్రంట్ లైన్ వారియర్ గా వారు అందించిన సేవలు చూసి నేను చలించి పోయానని, చేతులకు గ్లౌజ్ లేకుండా మూతికి మాస్క్ లేకుండా వాళ్లు నరకయాతన అనుభవించారన్నారు. నేనే ఎంపీ నిధుల నుంచి వాటిని వెంటనే అందించి కరోనా బాధితుల ప్రాణాలు కాపాడ గలిగామనే విషయాన్ని ప్రస్తావించారు. ఏడాదికి సగటున 50 నుంచి 70 కోట్లు కేంద్ర నిధులే ఇక్కడి ఆసుపత్రికి యన్ హెచ్ ఎం నిధులు ఇస్తున్నామన్నారు. ఇది మా కేంద్ర ప్రభుత్వానికి పేదలపై ఉన్న అభిమానానికి, నిబద్ధతకు నిదర్శనమని, శుక్రవారం రోజు సి ఎస్ ఆర్ నిధులతో కోట్లాది రూపాయల విలువైన పరికరాలను అందిస్తున్నామన్నారు. గతంలో కొన్ని రకాల పరికరాలు లేక పేద వైద్యులు ఇక్కడ చికిత్స అందక ఇతర ప్రాంతాలకు, ప్రైవేట్ ఆస్పత్రికి రిఫర్ చేసేవాళ్లని, ఇక ముందు ఇలాంటి పరిస్థితి ఉండకూడదన్నారు. ఇలాంటి సమస్య ఉండొద్దని ఉద్దేశంతో లాప్రోస్కోపీ, ఈసీజీ మిషన్లు, సిటిజి మిషన్లు ఇతర ఆధునిక పరికరాలను ఈ ఆస్పత్రికి అందించానన్నారు. భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా ఆస్పత్రిని మరింత ఆదర్శమైన హాస్పిటల్లో తీర్చిదిద్దుతానను స్పష్టం చేశారు. ఉత్తర తెలంగాణలో ఈ ఆసుపత్రిలో వైద్య సేవలను ఇంకా మెరుగుపరుస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆస్పత్రి డాక్టర్లు, మేయర్ శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో బంగారు పతకాలు

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** విద్యార్థులు గణిత శాస్త్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గణిత శాస్త్రంలోని విషయాలను విశ్లేషణాత్మకంగా తెలుసుకోవడం ద్వారా వారికి పలు పోటీ పరీక్షల్లో విజయం సులభతరం అవుతుందని ఆల్ఫోర్స్ చైర్మన్ తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు బంగారు పతకాలు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు గణిత శాస్త్రం పట్ల పట్టు సాధింప చేయడానికి వాటిలోని విషయాల పట్ల సంపూర్ణంగా అవగాహన కలిగించడానికి వివిధ స్థాయిలలో పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఆ స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను వివిధ సంస్థల ద్వారా నిర్వహింపబడేటువంటి పలు ఒలింపియాడ్‌లలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందిస్తూ విజయమే లక్ష్యంగా ప్రణాళికల రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ క్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణతో ప్రశంసనీయమైన విజయాలు సాధించడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేస్తూ ఇటీవల కాలంలో ఎస్ఓఎఫ్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాల్లో పాఠశాలకు చెందినటువంటి పలువురు విద్యార్థులు అసమాన ప్రతిభను కనబడచడమే కాకుండా బంగారు పతకాలను సైతం కైవసం చేసుకోవడం చాలా గొప్ప విషయమని చెప్పారు. గెలుపొందిన విజేతల లో 3వ తరగతి వశ్వితఅక్షయ, 4వ తరగతి ఎస్.అయాన్, జతిన్ సిద్ధార్థ, వి.తేజస్,5వ తరగతి పి.మయాంక్ రెడ్డి, పి రిత్విక్ రెడ్డి, పి.సాద్విని, 6వ తరగతి బి. కార్తికేయ గౌడ్, కే.క్రిసిక్ ప్రిన్స్, కే.సమర్థ్, 7వ తరగతి, బి.స్నితిక్, జి.సాయి ప్రణవి, జి.సహాన్స్ తదితరులు బంగారు పతకాలు సాధించి గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలు అందరికీ పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో యువత విద్యా,ఉపాధి అవకాశాలకై ఉద్యమించాలి

### డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్




**కరీంనగర్ టౌన్ ( జనంసాక్షి)** విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఈ రోజు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన అజేయ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ అని అన్నారు. "దోపిడీ, అన్యాయం, దమనకాండకు తలొగ్గని పోరాట స్ఫూర్తి ఆయనది. దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన త్యాగమూర్తి" అని పేర్కొన్నారు.ఆయన ఆశయాలు కేవలం స్వాతంత్ర్య పోరాటానికే పరిమితం కాలేదని, సమానత్వం, సామాజిక న్యాయం, దోపిడీ రహిత సమాజ నిర్మాణం ఆయన కల అని చెప్పారు. నేటి పరిస్థితుల్లో యువత నిరుద్యోగం, విద్యా ప్రైవేటీకరణ, కార్మిక హక్కుల హరణ, ప్రజాస్వామ్య హక్కులపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో యువత ఆజాద్ చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యలపై ఉద్యమాల బాట పట్టాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు.దేశంలో పెరుగుతున్న ధరల భారం, రైతు సమస్యలు, కార్మికుల కష్టాలు ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో నిరుద్యోగం తీవ్రంగా పెరిగిపోతుందని ఉద్యోగాలు భర్తీ చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యారని వారు అన్నారు.చంద్రశేఖర్ ఆజాద్ ఆశయ సాధనకై నిరంతరం పోరాడతామని, యువత హక్కుల పరిరక్షణ కోసం డీవైఎఫ్ఐ ఉద్యమాలను మరింత విస్తరించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు శివకుమార్ ,అశోక్ జిల్లా కమిటీ సభ్యులు సోయం రమేష్, కృష్ణ, తిరుపతి,నాయకులు నాయకులు శ్రీకాంత్ శ్రీహరి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్రలు పటాపంచలు కడిగిన ముత్యంలా కవితక్క



**కరీంనగర్ టౌన్ ( జనంసాక్షి )** కుట్రదారులకు చెంపదెబ్బ కొట్టే విధంగా తీర్పు ఇచ్చిన న్యాయ స్థానం ఈరోజు కరీంనగర్ లో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్స్ పంపిణి చేసి సంబరాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధినేత్రి కవితక్క మీద పెట్టిన తప్పుడు కేసును పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఈరోజు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టివేయడం చాలా సంతోషకరం. కవితక్క పై పెట్టిన ఢిల్లీ లిక్కర్ కేసు అనేది తప్పుడు కేసు అని రౌస్ ఎవెన్యూ కోర్టు తేల్చి చెప్పి కేసులు కొట్టివేయడం సంతోషకరమైన విషయం సిపిఐ పెట్టిన లిక్కర్ లో కేసులో స్కాం లేదని కోర్టు తీర్పు ఇచ్చిందని వారు అన్నారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం కావాలని రాజకీయంగా దెబ్బ కొట్టడం కోసమే ఇలాంటి తప్పుడు కేసులకు పాల్పడిందని ఈ కేసులో కవిత అక్క తో పాటు కేజ్రీవాల్ మనీష్ సిసోసిడా అందరికీ క్లీన్ చీట్ వచ్చిందని అన్నారు. నిజం నిప్పులాంటిది ఎప్పటికైనా ధర్మం గెలుస్తుంది సత్యం నిలబడుతుంది చెప్పడానికి ఈ తీర్పే నిదర్శనం. తెలంగాణ ఆడబిడ్డపై అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి న్యాయ స్థానంలో చెప్ప దెబ్బ లాంటి తీర్పు వచ్చిందని తెలంగాణ ప్రజలు రాబోయే ఈ కలలో అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెబుతారని వారు అన్నారు. రాజకీయంగా సహాకరించాని వారిపైన ఇలాంటి అక్రమ కేసులు పెట్టడం మానుకోకపోతే ప్రజలే బిజెపి పార్టీకి బుద్ది చెబుతారని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, అధివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, జిల్లా సీనియర్ నాయకులు వారల శ్రీనివాస్, రంగరవేణి లక్ష్మణ్, పిన్నింటి సంగీత రెడ్డి, యండి సల్మ, పూదరి రజేశ్వరి గౌడ్, కుర్ర పోచాయ్య, గాలిపల్లి రాత్కకర్ చారి, యండి హుసైన్ జంగ అపర్ణ, బండ అశోక్, సంతోష్ యాదవ్, కుర్ర కౌసిక్, బసవేణి రాజేందర్, కొత్తురి రఘు, గుండెటి తిరుపతి పుసాల పవన్, ఓఆ రజీ తదితరులు పాల్గొన్నారు.

## వై మానిక దళంలో చేరేందుకు యువతకు సువర్ణావకాశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 (జనంసాక్షి)** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల యువతకు భారత వైమానిక దళంలో చేరేందుకు సువర్ణావకాశం లభించిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం అన్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధ్వర్యంలో 12 ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్ ద్వారా అగ్నివీర్వాయు నియామకానికి ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించబడుతుందని,ఈ రిక్రూట్‌మెంట్ ర్యాలీ 08 మార్చి 2026 నుండి 18 మార్చి 2026 వరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అర్హత కలిగిన యువకులు, యువతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,అభ్యర్థులు అర్హత ప్రమాణాలు, అవసరమైన పత్రాలు, ఇతర వివరాల కోసం భారత వైమానిక దళ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని, ముఖ్యంగా అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## కరీంనగర్ లో ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష మార్చి ఒకటవ తేదీ ఆదివారం నాడు

**కరీంనగర్ టౌన్ (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఎస్సీ స్టడీ సర్కిల్ జిల్లా కేంద్రాలలో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించ బోయే ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్స్ కొరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ అభ్యర్థులు ఇదివరకే దరఖాస్తులను సమర్పించి ఉన్నారు. వీరందరికీ స్టడీ సర్కిల్ ఉన్న జిల్లా కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుసరించి ప్రతిభ ఆధారంగా ఒక కేంద్రానికి 100 మందిని ఎంపిక చేస్తారు.ఇందులో భాగంగా ఎస్సీ స్టడీ సర్కిల్ కరీంనగర్ జిల్లా కేంద్రానికి ×100 సీట్లకు గాను× కరీంనగర్ మరియు పెద్దపల్లి జిల్లాల నుండి ×532 మంది× విద్యార్థులు అప్లై చేసుకొని ఉన్నారు. వీరికి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో మార్చి 1 వ తేదీ ఆదివారం నాడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకుప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. కావున ఇదివరకే అప్లై చేసి ఉన్న విద్యార్థులందరూ తమ యొక్క ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లను స్టడీ సర్కిల్ వెబ్సైట్ http//: *tsstudycircle.co.in* కు వెళ్ళి తమయొక్క హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని కోరుచున్నాము. ముఖ్య గమనిక: హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకునే సమయంలో అక్కడ ఇవ్వబడిన 4 వివరాలలో ఏవైనా రెండింటినీ మాత్రమే సమర్పించి తమయొక్క హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలి. అన్ని వివరాలు నింపి ప్రయత్నిస్తే హాల్ టికెట్ డౌన్లోడ్ కాదు. అరగంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకుని హాల్ టికెట్ లో ఇవ్వబడిన నిబంధనలను పాటించండి. వివరాలకు బండ శ్రీనివాస్ గౌరవ సంచాలకులు ఎస్సీ స్టడీ సర్కిల్ కరీంనగర్ జిల్లా కేంద్రం గారికి 9885218053 లో సంప్రదించగలరు.

## సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 (జనం సాక్షి)** లిటిల్ స్కాలర్ స్కూల్ సైన్స్ ఫేర్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మున్సిపల్ పరిధిలోని లిటిల్ స్కాలర్ స్కూల్ సైన్స్ ఫేర్ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు చాలా చక్కగా వారు చేసినటువంబటి ఎక్సర్మెంట్స్ గురించి వివరించారు వీరికి స్కూల్ బృందం ఇలాగే వెన్నుండి నడిపిస్తున్న స్కూల్ బృందానికి ధన్యవాదములుతెలియ చేసారు అన్ని విభాగల్లో పిల్లలు ముందుండెల చూడమని కోరారు.మున్సిపల్ సిబ్బంది కొరకు లిటిల్ స్కాలర్ స్కూల్ తరపున వాటర్ బాటిల్స్ ఇచ్చినందుకు ప్రతేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, స్కూల్ చైర్మెన్ పున్న రాజేష్,డైరెక్టర్స్ అరుణ,జ్యోత్స్న,ప్రైనిసిపల్ స్వాతిప్రియ,ఉపాధ్యాయులు మరియు పిల్లల తల్లి తండ్రులు పాల్గొనడం జరిగింది.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సీఎం కప్ 2026 రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను సన్మానించారు, గోదావరిఖని పట్టణంలోని అడ్డగుంటపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 8,వ తరగతి చదువుతున్న టింగు జయ సాయి చరణ్, హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్లో, రజత పతకం సాధించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, టింగు జయ సాయి చరణ్ కు శాలువా కప్పి అభినందించారు, అనంతరం కలెక్టర్ మాట్లాడారు సీఎంకప్ రాష్ట్రస్థాయి పోటీలలో



పెద్దపల్లి జిల్లా నుంచి వెళ్లిన 22 మంది విద్యార్థులు 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 10 కంచు పతకాలు గెలుచుకున్నారని కలెక్టర్ తెలిపారు రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, పేట ప్రెసిడెంట్ సురేందర్, పేట రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభరాణి, ఆర్చరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్, వివిధ క్రీడల కోచ్ లు పసునూటి చందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డిపెండెంట్స్ ఉద్యోగులు ఆధార్ కార్డులు అందజేయాలి

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :**
సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగుల డిపెండెంట్స్ ఆధార్ నెంబరును శాప్‌లో నమోదు చేయడానికి అత్యవసరమని ఏజీఎం పీ. అరవింద్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆధార్‌కార్డు అందజేయని ఉద్యోగులు రేపటిలోగా తమతమ సంక్షేమాధికారులకు అందజేయాలని సూచించారు. ఒకవేళ ఆధార్ వివరాలు నమోదు చేయని డిపెండెంట్స్ పై స్థాయి వైద్య కేంద్రాలకు రిఫరల్ సదుపాయం అందుబాటులో ఉండదని తెలిపారు. కాబట్టి ఆధార్‌కార్డు అందజేయని ఉద్యోగులు రేపటిలోగా అందజేయాలని సూచించారు.

## కార్మిక కుటుంబాలకు మంచినీటిని రోజు సరఫరా చేయాలి

◆బీఆర్ఎస్ 16వ డివిజన్ కార్పొరేటర్ మంద రమకిషన్ రెడ్డి



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :**
సింగరేణి కార్మిక కుటుంబాలకు మంచినీటి రోజు సరఫరా చేయాలని బీఆర్ఎస్ 16వ డివిజన్ కార్పొరేటర్ మంద రమకిషన్ రెడ్డి ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం జీఎంని కలిసి పలు సమస్యలను విన్నవించారు. కార్మిక కుటుంబాలకు రెండు రోజులకొకసారి నీటిని సరఫరా చేస్తున్నారని దీంతో తీవ్ర ఇబ్బందులకు గురియగుతున్నారని తెలిపారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి కొరత లేకుండా ప్రత్యామ్యయ ఏర్పాట్లు చేయాలని జీఎం సూచించడం జరిగిందన్నారు. అలాగే డివిజన్‌లోని బోర్‌వెల్స్‌ని మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకరావాలని కోరారు. పాత వకీలుపల్లి గని వెళ్లే దారిలో గల పోచమ్మ ఆలయ ప్రహరీ గోడ మరమ్మతు చేయించి ఆలయానికి కలర్స్ వేయించాలని కోరారు. ఈ సమస్యలన్నింటిపై జీఎం స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ వినతి పత్రాన్ని అందించిన వారిలో కటకం సతీష్, అమ్మనగంటి శ్రావణ్ కుమార్, ఆకుల నవీన్, గుమ్మడి రాంచరణ్, సంజీవ్ తదితరులు ఉన్నారు.

కరీంనగర్ లో పూజా కలర్ ల్యాబ్ 18వ వార్షికోత్సవం సందర్భంగా పూజ కలర్ ల్యాబ్ లో కొత్తగా ఏర్పాటు చేసినటువంటి పెద్ద ప్రింటింగ్ మిషన్ ను కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూజా కలర్ ల్యాబ్ అధినేత రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఫోటోగ్రాఫర్ సంఘం సలహాదారులు కేదార్ రెడ్డి, గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గునుకుల కొండాపూర్ సర్పంచిగా గెలిచిన సొల్లు అజయ్ వర్మ ను సన్మానించడం జరిగింది.
కరీంనగర్ టౌన్ ,జనంసాక్షి



# జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు పార్లమెంట్ కోఆర్డినేటర్ గా బేతి మహేందర్ రెడ్డి



◆జనసేన సభ్యత్వ నమోదు చేసుకోండి - 5 లక్షల భీమా పొందండి..
◆తెలంగాణలోనే కరీంనగర్ ను జనసేన సభ్యత్వ నమోదులో అగ్రభాగాన నిలుపుతాం..
◆అవినీతి, అక్రమాల పై, ప్రజా సమస్యల పై పోరాటమే జనసేన లక్ష్యం..
◆కరీంనగర్ లో వాహనదారులకు అడ్డంగా ఉన్న ఈద్గా గోడను తొలగించాలని జనసేన డిమాండ్..
◆పార్టీల అగ్ర నేతల అంతర్గత ఒప్పంద రాజకీయాలను ప్రజల ముందు ఎండగట్టుతాం..
◆జనసేన పార్టీ సభ్యత్వ నమోదు పార్లమెంట్ కోఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి వెల్లడి..

**కరీంనగర్ టౌన్ ( జనంసాక్షి ):** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభించి, సభ్యత్వ నమోదుకు రూ.2 కోట్లు విరాళం అందించి, తొలి సభ్యత్వాన్ని పవన్ కళ్యాణ్ గారు తీసుకున్నారని నూతనంగా నియామకమైన కరీంనగర్ పార్లమెంట్ సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. జనసేన పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకొని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ఎవరైతే ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకుంటారో వారిని "ఉద్యమి"గా, పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీ సిద్ధాంతాలకి ఆకర్షితులను చేసి సభ్యత్వ నమోదు చేసేవారిని "సాధక్"గా, జనసేన పార్టీ చేస్తున్న ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమ వంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధా శక్తిని, సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని "ప్రదాత"గా పిలుస్తామని శ్రీ పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ ప్రకటించడం జరిగిందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో ప్రైవేట్ ఉద్యోగులను, వివిధ రకాల యూనియన్ లను, వివిధ కుల సంఘాలను, చిన్న చిన్న వ్యాపారాలు, వీధి వ్యాపారులు, వర్తక, వాణిజ్య వ్యాపారాలు చేసుకునే వారి నుంచి కూలి పనులు చేసుకునే వారిదాకా, ముఖ్యంగా యువత, మహిళలను భారీ సంఖ్యలో ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగస్వాములు చేయాడమే లక్ష్యంగా, సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ?5 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కూడా కల్పిస్తామని, ఇంత మొత్తం భీమా ఏ రాజకీయ పార్టీ ఇవ్వట్లేదని పేర్కొంటూ, అలాగే జనసేన పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకొని, పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేవారే ముఖ్యమని, అలాంటి వారే పార్టీకి అవసరమని పేర్కొంటూ కరీంనగర్ ను తెలంగాణలోనే సభ్యత్వ నమోదులో అగ్రభాగాన నిలుపుతామని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.కరీంనగర్ లో వివిధ అభివృద్ధి ముసుగులో జరుగుతున్న పనులలో అవకతవకల పై, అవినీతి, అక్రమాల పై ఎప్పటికప్పుడు నిలదీస్తూ, ప్రజా సమస్యల పై పోరాటం చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీ పని చేస్తుందని, అలాగే వివిధ రాజకీయ పార్టీల అగ్ర నేతలు వారి వ్యక్తిగత ఆర్థిక స్వప్రయోజనాల కోసం, అధికారం, హోదాల కోసం అంతర్గత ఒప్పంద రాజకీయాలను ప్రజల ముందు ఎండగట్టుతామని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. మరి ముఖ్యంగా స్మార్ట్ సిటీగా పేర్కొంటున్న కరీంనగర్ లోని కళాభారతి ప్రక్కన వాహనదారులకు అడ్డంగా ఉన్న ఈద్గా గోడను తొలగించే విషయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కార్పొరేటర్ గా ఉన్న సమయంలో అనేక సార్లు తొలగించాలని డిమాండ్ చేసిన విషయం అందరికి తెలిసిందేనని, కానీ నేడు 2019 నుండి పార్లమెంట్ సభ్యునిగా, బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా, నేడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి భాద్యతల్లో కొనసాగుతున్న కూడా కనీసం అడ్డంగా ఈద్గా గోడ తొలగించే విషయంలో చొరవ తీసుకోకపోవడం సిగ్గుచేటని, ఈ విషయంలో ప్రజలు చర్చించుకుంటున్నారని, అలాగే కరీంనగర్ నగర పాలక సంస్థ పాలకవర్గం బిజెపి చేజిక్కించుకున్న విషయం అందరికి తెలిసిందేనని, నగర పాలక సంస్థ మొదటి సర్వసభ్య సమావేశంలో అడ్డంగా ఉన్న ఈద్గా గోడను తొలగించాలని తీర్మానం చేసి ఆమోదం తెలిపే విధంగా మంత్రి బండి సంజయ్ కుమార్ పాలకవర్గానికి సూచించాలని డిమాండ్ చేస్తూ, వాహనదారుల ఇబ్బందులను, ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ నేత బేతి మహేందర్ రెడ్డి బండి సంజయ్ కుమార్ ను డిమాండ్ చేశారు.

కరీంనగర్ పార్లమెంట్ జనసేన పార్టీ సభ్యత్వ నమోదుకు కోఆర్డినేటర్ గా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్ కే సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు రాధారం రాజలింగం లకు బేతి మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కందుల రాజీ రెడ్డి, శివ రెడ్డి, పెంటాల మహేష్, పొన్నాల తిరుపతి, వోద్నాల రాజు, జంగ మహేష్, వీర్ల శ్రీనివాస్ రావు, సిరిసిల్ల రాము, కందకట్ల స్వరూప, చింటూ తదితరులు పాల్గొన్నారు.